
‘గరీబ్ నవాజ్’ దర్గా ముస్తాబు

నేటి నుంచి గుడిబండలో ఉర్సు
- దక్షిణ భారతదేశ అజ్మీర్‌గా దర్గాకు పేరు
- ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని గుడిబండ ఖాజానగర్‌లో గల హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గా ఉర్సు ఉత్సవాలు శనివారం నుంచి అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా శనివారం సందల్ వేడుక, ఆదివారం ఉర్సు నిర్వహణకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సందల్ వేడుక సందర్భంగా రాత్రి గ్రామ పురవీధుల్లో గంధం ఊరేగింపు నిర్వహిస్తారు. దీంతో ఉర్సు ప్రారంభం అవుతుంది.

దక్షిణ భారత అజ్మీర్‌గా..

ఖాజా గరీబ్ నవాజ్ పేరులో ‘గరీబ్ నవాజ్’ అంటే పేదల కోర్కెలు తీర్చేవాడు అని అర్థం. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ (ర)అజ్మీర్‌ని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు తీరుతాయని ప్రజల నమ్మకం. దీంతో ఉత్తర భారతదేశంలో ఉన్న రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో గల దర్గాకు వెళ్లలేని భక్తులు దక్షిణ భారత అజ్మీర్‌గా పేరుగాంచిన గుడిబండలోని దర్గాలో నిర్వహించే ఉర్సులో పాల్గొని తమ కోర్కెలు నివేదించుకుంటారు. ఇక్కడ ప్రార్థనలు జరిపితే తప్పక మంచి జరుగుతుందని విశ్వసిస్తారు. ఇక్కడికి జిల్లా ప్రజలతో పాటు, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్‌తో పాటు పక్కనే ఉన్న కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి తరలివస్తుంటారు.



గుడిబండలోని హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గా

వేసవిలో సైతం..

ఈ దర్గా వద్ద రాళ్ల మధ్య ఉన్న కొలను మండు వేసవిలో సైతం నీటితో నిండి ఉంటుంది. రాళ్ల మధ్య ఉన్న కొలను నీటితో నిండి ఉండటం ఇక్కడి ప్రత్యేకత. ఈ కొలనులో స్నానాలు ఆచరిస్తే పాప ప్రక్షాళన జరుగుతుందని ప్రజల విశ్వాసం.

ఖవ్వాలీతో భక్తి తన్మయత్వం..

ఉర్సు ఉత్సవాల్లో భాగంగా రాత్రి నిర్వహించే ‘ఖవ్వాలీ’తో భక్తులు భక్తి భావంతో తన్మయత్వానికి లోనవుతారు. ఖవ్వాలీ ప్రదర్శనకు వరంగల్, హైదరాబాద్ నుంచి ప్రత్యేక బృందాలు హాజరవుతాయి. గంధం ఊరేగింపు ప్రారంభ సమయంలో ఫకీర్లు చేసే విన్యాసాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటాయి.



గుట్టపై ఉన్న కొలను

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

- ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : నియోజకవర్గ అభివృద్ధిలో బీఆర్ఎస్ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వరదాపురం, బూరుగడ్డ గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన పలువురు శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎనిమిదేళ్లుగా చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌కు వలస వస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, నాయకులు షేక్ అలీ, జి.సైదులు, ఎ.వెంకటయ్య, జి.బ్రహ్మం, జి.చిన్న సైదులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి

హుజూర్‌నగర్ : మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసీ) వారి ఆధ్వర్యంలో కుట్టు, తాపీ పనిపై శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం ఆయన కుట్టు మిషన్‌లు, ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఫోన్ ఉపయోగించుకుని వ్యాపారం చేసుకోవచ్చని, కొత్త కొత్త ఆలోచనలతో అవకాశాలు అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్ఏసీ ఏడీ హసీబ్, శిక్షకులు కృష్ణవేణి, నామ్యా నాయక్, జెడ్పీటీసీ కె.సైదిరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే సైదిరెడ్డి, నాయకులు

క్లుప్తంగా

ఆంజనేయస్వామి ఆలయం పరిశీలన



ఆలయాన్ని పరిశీలిస్తున్న టీటీడీ అధికారిణి నందిని

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని సీతరాంపురంలో గల శ్రీపత్తి ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని గ్రామ సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు ఏడాది క్రితం తిరుమల తిరుపతి దేవస్థానానికి దరఖాస్తు చేశారు. దీంతో శుక్రవారం టీటీడీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ అధికారిణి నందిని గ్రామానికి వచ్చి ఆంజనేయస్వామి ఆలయాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి, ఉపసర్పంచ్ జానకి రాములు, వార్డు సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా భాస్కర్



చిలుకూరు : యూత్ కాంగ్రెస్ పార్టీ చిలుకూరు మండల అధ్యక్షుడిగా మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన భాస్కర్ విజయ్ నియామితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి

మఠంపల్లి : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నపంగు గోపిని సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యఖర్చులకు రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఆరాల నాగరాజు, వెంకన్న, వీరస్వామి, సైదులు, జోసు, సైదులు తదితరులు ఉన్నారు.

భోజనశాల నిర్మాణానికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న దాత గంగరాజు దంపతులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరం ఆవరణలో భోజనశాల నిర్మాణానికి శుక్రవారం నడిగూడెంకు చెందిన మేకల గంగరాజు రూ. 25 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, కోశాధికారి బుస్సా మహేష్, పూజారి రాజశేఖరశర్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఎలక్ట్రీషియన్స్ డే



థామస్ హల్వా ఎడిసన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీపీఈటీఎఫ్ నాయకులు

గరిడేపల్లి : మండల కేంద్రంలో శుక్రవారం ప్రపంచ ఎలక్ట్రీషియన్స్ టీపీఈటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బల్బు కనిపెట్టిన థామస్ హల్వా ఎడిసన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మండాది సైదులు గౌడ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వర్‌రావు, సైదులు, సైదరాజు, నాగయ్య, తిరుపతిచారి, పెండెం కాశయ్య తదితరులున్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఆర్థికసాయం

నడిగూడెం : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు యువతీ, యువకులు ఎస్ఐ, కానిస్టేబుల్ తుది ప్రవేశ పరీక్షకు ఎంపికయ్యారు. శుక్రవారం స్థానిక కమ్యూనిటీ హాల్ స్థలంలో నిర్వహించిన కార్యక్రమంలో నలుగురు అభ్యర్థులకు రూ. 5 వేల చొప్పున ఆర్థికసాయాన్ని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరఫున కోఆర్డినేటర్ పాతకొట్ల ప్రకాష్ అందజేశారు. సైదులు, సతీష్, ఆకాష్ పాల్గొన్నారు.

చర్చలు వాయిదా

హుజూర్‌నగర్ : రైస్ మిల్లుల్లో దినసరి కూలీల రేట్లు పెంచాలని హుజూర్‌నగర్‌లోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో యజమానులు, యూనియన్ నాయకుల మధ్య శుక్రవారం చర్చలు జరిగాయి. కానీ చర్చలు కొలిక్కి రాకపోవడంతో వాయిదా పడ్డాయని యూనియన్ నాయకుడు రోషపతి తెలిపారు.

ఎస్పీ కోటిరెడ్డికి ప్రముఖుల పరామర్శ



హనుమారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, తదితరులు



హనుమారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిశోర్

మునగాల : మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన నంద్యాల కోటిరెడ్డి (వికారాబాద్ ఎస్పీ)ని శుక్రవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఈనెల 19న ఎస్పీ కోటిరెడ్డి తండ్రి హనుమారెడ్డి మృతిచెందిన విషయం విధితమే. దీంతో శుక్రవారం రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు తుమ్మలపల్లి భాస్కర్ రావు, సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణతో పాటు అనంతగిరి మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గంగూరి సంతోష్, పర్వతనేని సందీప్‌లు హనుమారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోటిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి, మండల నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి, నంద్యాల శ్యామ్‌సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విష్ణుశర్మ స్వామిజీకి ఘన స్వాగతం

మునగాల : రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన హిందూ ధార్మిక పరిషత్ సనాతన ధర్మ ప్రచారకులు, ట్రస్ట్ పీఠాధిపతి శ్రీగోవింద్ విష్ణుశర్మ స్వామిజీ శుక్రవారం మండలంలోని ఆకుపాముల శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్ప దేవాలయాన్ని సందర్శించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న స్వామీజీ గ్రామంలో కాసేపు ఆగడంతో సర్పంచ్ కేసగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆయన ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి పలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు డా. వేమూరి సత్యనారాయణ, పోలంపల్లి వెంకటరామయ్య, బక్క నాగేశ్వరరావు, కాసాని వెంకటనారాయణ, తాళ్లపాక బాబు, బొల్లిగొర్ల మట్టయ్య, చిన్న కేశవన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



విష్ణుశర్మ స్వామిజీని సన్మానిస్తున్న ఆకుపాముల గ్రామస్తులు

పేదలకు అండగా స్వచ్ఛంద సంస్థలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని మల్లన్ననగర్‌లో ఆర్థిక సమస్యతో ఇబ్బందులు పడుతున్న ముదిగొండ సైదులు- మాధవి కుటుంబానికి జన చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం 50 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పి వంశీ, పి.సాయి, పి.శివశంకర్, డి.రమేష్, బీవీ శ్రీపతి, సాయి, కాశీవిశ్వనాథ్, సైదులు, రాజేష్ పాల్గొన్నారు.

ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో..

పట్టణంలోని సీతారాంనగర్‌లో అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న బొమ్మకంటి సైదులుకు ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు శుక్రవారం 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. సభ్యులు సులువ శ్రీను, మట్టపల్లి రవీందర్, శివ పాల్గొన్నారు.

జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

చింతలపాలెం మండలం దొండపాడులో ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న కత్తుల దానమ్మకు జై భీమ్ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం 25 కేజీల బియ్యం అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు డెక్కం గోపయ్య సభ్యులు రమేష్, సత్యం, గోవిందు, లోకేష్ పాల్గొన్నారు.



బియ్యం అందజేస్తున్న జన చైతన్య ట్రస్ట్ సభ్యులు

పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలి



సిరిపురంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ములకలపల్లి రాములు, తదితరులు

నడిగూడెం : పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ములకలపల్లి రాములు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల పరిధిలోని సిరిపురంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లోని ప్రభుత్వ భూములను పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోంపంగు జానయ్య, నాయకులు కృష్ణారెడ్డి, సయ్యద్‌హుస్సేన్, మల్లెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

కోదాడరూరల్ : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోదాడ పట్టణ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో వాహనాలను తనిఖీ చేసి మాట్లాడారు. మద్యం సేవించి, రాంగ్ రూట్, అతివేగంతో వాహనాలను నడపొద్దని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై చర్యలు తప్పవని అన్నారు. వాహనాల్లో నిషేధిత వస్తువులు తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు పాటించని పలువురు వాహనదారులకు జరిమానా విధించారు.

జమున మృతికి సంతాపం

నేరేడుచర్ల : నేరేడుచర్లలో ప్రముఖ సినీ నటి జమున చిత్రపటానికి బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయనాయుడు నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, బుచ్చిబాబు, గోవింద్ గౌడ్, సైదులు పాల్గొన్నారు.

ఘనంగా జాన్‌పహాడ్ షహీద్‌బాబా దర్గా ఉర్సు

హుజూర్‌నగరరూరల్ : హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురం శివారులో ఉన్న జాన్‌పహాడ్ సైదులు షహీద్ బాబా దర్గా ఉర్సును శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ దర్గా నుంచి గోపాలపురం దర్గా వద్దకు గంధాన్ని తీసుకొచ్చారు. అనంతరం గంధాన్ని గుర్రంపై ఊరేగింపు నిర్వహించారు. దర్గా వద్దకు ఉమ్మడి జిల్లా నుంచి కులమతాలకతీతంగా భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు షేక్ అమీనాబీ ఖులుల్లీ రహిమాన్, మహమ్మద్, ఎస్‌కే పాషా, హసీనా, సర్పంచ్ శాసనాల నాగసైదయ్య, ఎంపీటీసీ చీకూరి రాజారావు, యాకూమియా, ఫాతిమూన్, జానీ బేగం, జైనాబీ, హసీనాబేగం, ఫాతిమా, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



దర్గా వద్దకు గంధం తీసుకెళ్తున్న సర్పంచ్ శాసనాల నాగసైదయ్య

జాన్‌పహాడ్ దర్గా.. సర్వమతాలకు నిలయం

- రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

పాలకవీడు : సర్వమతాలకు జాన్‌పహాడ్ దర్గా నిలయమని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన గంధం ఊరేగింపులో వారు పాల్గొని సైదులుబాబాను దర్శించుకున్నారు. అనంతరం ఎంపీ బడుగుల విలేకరులతో మాట్లాడారు. హుజూర్‌నగర్ అభివృద్ధి ఎమ్మెల్యే సైదిరెడ్డి కృషితోనే సాధ్యమైందని అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొటిగా అమలు చేస్తూ అభివృద్ధికి అధిక నిధులు వెచ్చిస్తున్నారన్నారు. ప్రోటోకాల్ అంశాన్ని లేవనెత్తుతూ గవర్నర్ రాష్ట్రం పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. గవర్నర్ తన స్థాయిని మరిచి రాజకీయ వ్యవహారాలు చేయడం తగదన్నారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమాలను చూసి దేశం కితాబులిస్తుంటే.. పక్క రాష్ట్రాలకు వెళ్లి అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాన్‌పహాడ్ దర్గాను దర్శించుకోవడం ముక్తి ప్రదాయంగా భావిస్తున్నానని అన్నారు. జాన్‌పహాడ్ దర్గా తెలంగాణ రాష్ట్రంలోనే గాకా ఆంధ్రా, మహారాష్ట్రలో పేరుగాంచిందన్నారు. జాన్‌పహాడ్ దర్గా వద్ద మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. వారి వెంట నాయకులు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు మలిమంటి దుర్గారావు, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, శేషురెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దర్గా వద్ద మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

కాంగ్రెస్ హయాంలోనే దర్గా అభివృద్ధి: ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పాలకవీడు : కాంగ్రెస్ పార్టీ హయాంలో తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే జాన్‌పహాడ్ దర్గాను అభివృద్ధి చేశానని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జాన్‌పహాడ్ దర్గాను ఆయన దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. నేరేడుచర్ల నుంచి జాన్‌పహాడ్ దర్గా, మఠంపల్లి నుంచి జాన్‌పహాడ్‌కు డబుల్ రోడ్డు నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. దర్గాకు ఏటా సుమారు రెండు కోట్ల ఆదాయం వస్తున్నా అభివృద్ధిలో ఎందుకు వెనకబడిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భూ ఆక్రమణలు, మద్యం మాఫియాలాగా ఆలయాల నిధులను కూడా బుక్కేస్తున్నారని ఆరోపించారు. రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, మహిళా రుణాలు చెల్లించలేదని పేర్కొన్నారు. గొప్పలు చెప్పుకోవడం తప్ప కేసీఆర్ ప్రభుత్వం చేసిందేమి లేదని విమర్శించారు. డబుల్‌బెడ్ రూం ఇళ్ల విషయంలో ఒకసారి ఐదు లక్షలు, ఒకసారి మూడు లక్షలంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. దర్గా అభివృద్ధి, మౌలిక సదుపాయాలకు రూ.25 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ఎంపీపీ భూక్యా గోపాల్, జెడ్పీటీసీ బుజ్జి మోతీలాల్, ఎస్ఆర్ఐ అన్నపురెడ్డి అప్పిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎవీ సుబ్బారావు, నాగిరెడ్డి, జితేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, కొణతం వెంకట్‌రెడ్డి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



జాన్‌పహాడ్ దర్గా వద్ద ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తదితరులు

‘పరీక్షా పే చర్చ’ను వీక్షించిన విద్యార్థులు



కోదాడలో ప్రధాని మోదీ ప్రసంగాన్ని వింటున్న విద్యార్థులు

కోదాడ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నిర్వహించిన పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని కోదాడలోని తేజ టాలెంట్ పాఠశాల, కోదాడ టాలెంట్ స్కూల్ విద్యార్థులు వీక్షించారు. ఆయా స్కూల్‌లలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టర్ల ద్వారా మోదీ ప్రసంగాన్ని విన్నారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల నిర్వాహకులు జానకిరామయ్య, బాణాల కోటిరెడ్డి, బీజేపీ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, నకిరికంటి జగన్‌మోహన్‌రావు, సాతులూరి హనుమంతరావు, ఓరుగంటి పురుషోత్తమరావు, రవికుమార్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : మోదీ నిర్వహించిన పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని శుక్రవారం హుజూర్‌నగర్‌లోని చైతన్య స్కూల్ విద్యార్థులు వీక్షించారు. ఈ సందర్భంగా పరీక్షల ఒత్తిడిని జయించేందుకు విద్యార్థులకు ప్రధాని పలు చిట్కాలు చెప్పారు. బీజేపీ నాయకులు వేముల శేఖర్‌రెడ్డి, ఎం.చంద్రారెడ్డి, కె.కోటిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

‘హాథ్ సే హాథ్ యాత్ర’పై ప్రచారం



చిలుకూరులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చిలుకూరు : చిలుకూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాథ్ సే హాథ్ జోడో యాత్రపై శుక్రవారం ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పింగ్రాతి హనుమంత రావు, సర్పంచ్ బాబు, పుల్లారావు, నాగయ్య, గురవయ్య, వెంకటేశ్వర్లు, బాలాజీ పాల్గొన్నారు.

సభ్యత్వాల నమోదు

హుజూర్‌నగర్‌రూరల్ : అర్హులైన నిరుపేదలందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 120 గజాల ఇంటిస్థలం, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని అమరవరంలో వ్యవసాయ కార్మిక సంఘం పాత సభ్యత్వాలను పరిశీలించి, నూతన సభ్యత్వాలు నమోదు చేయించారు. కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి షేక్ సైదా, మీరా, వెంకయ్య, మత్తిలింగం, పిచ్చయ్య, వీరస్వామి, నాగేశ్వరరావు, బాలసైదులు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : పశువైద్య శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు, ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని సీతరాంపురంలో ఏర్పాటు చేసిన పశు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ కె.వీరారెడ్డి, సత్యావతి, సిబ్బంది, గ్రామ పెద్దలు, పాడి రైతులు పాల్గొన్నారు.

ముకుందాపురంలో పశు వైద్య శిబిరం..

మునగాల : పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాని మండల పశువైద్యాధికారి భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముకుందాపురంలో జిల్లా పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 103 పశువులకు చికిత్స నిర్వహించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు హరిత, అఖిల, గోపాలమిత్ర కిన్నెర నాగరాజు, సర్పంచ్ పందిరి కళావతి, ఉప సర్పంచ్ పనస నాగేశ్వరరావు, ఎంపీటీసీ నూకమళ్ల ఇందిర, పందిరి నాగిరెడ్డి, నూకమళ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్‌కేవీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గోపయ్య, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ ఎంతో ఉపయోగకరం

కోదాడ : కంటి వెలుగు పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష కోరారు. కోదాడ పట్టణ పరిధిలోని లక్ష్మీపురంలో కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. వైద్య సిబ్బంది నిబద్ధతగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ, బషీరుద్దీన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ‘కంటి వెలుగు’

మోతె : మండల కేంద్రంతో పాటు ఉర్లుగొండ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆప్తామాలిక్ అసిస్టెంట్ సతీష్ మాట్లాడుతూ.. కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సైదులు, ఏఎన్ఎం పద్మ, నిర్మల, వెన్నెల, గౌతమి, అంజమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డిలు పరిశీలించారు. అనంతరం జెడ్పీటీసీ కంటి వైద్య పరీక్ష చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కంటి వెలుగు శిబిరానికి వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేసిన స్థానిక సర్పంచ్ జోగు సరోజనిపిచ్చిరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వనజ, వైద్యాధికారులు ఉన్నారు.



కోదాడ : కంటి వైద్య పరీక్ష చేయించుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష

కంటి వెలుగు శిబిరం పరిశీలన

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు వల్లాపురంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎంపీడీఓ యం.యర్రయ్య, కంటి వెలుగు ప్రత్యేక అధికారి డాక్టర్.కళ్యాణ్‌చక్రవర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న, వైద్య సిబ్బంది ఉన్నారు.

కొదమగుండ్ల వీరయ్యకు నివాళి

నేరేడుచర్ల : సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొదమగుండ్ల నగేష్ తండ్రి కొదమగుండ్ల వీరయ్య శుక్రవారం అనారోగ్యంతో నేరేడుచర్లలో మృతి చెందారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డిలు.. వీరయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్ పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, మాజీ ఎంపీపీలు తాటికొండ రామనర్సింహారెడ్డి, పారేపల్లి శేఖర్‌రావు, వివిధ పార్టీల నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, రాములు, ధనుంజయ నాయుడు, అనంత్ ప్రకాశ్, యాకుబ్, సైదులు, వీరయ్య, కొణతం చిన వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు ప్రకాశ్, నాగయ్య తదితరులున్నారు.



వీరయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ సీతారాములు, మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

ఎంపీ ఉత్తమ్ పరామర్శ..

వీరయ్య మృతి పట్ల ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నగేష్‌కు ఫోన్‌లో పరామర్శించారు. వీరయ్య మృతి బాధాకరం అని అన్నారు.